## 'మిషన్ భగీరథ'కు అంతరాయం

- 36గంటలపాటు మంచినీటి సరఫరా బంద్
- మిషన్‌భగీరథ గ్రిడ్ డివిజన్ ఈఈ పుట్ట వెంకట్‌రెడ్డి

జడ్చర్ల, జనవరి 19: మూసాపేట మండలంలోని జానంపేట వద్ద జాతీయ రహదారి బ్లాక్‌స్పాట్ రోడ్డు వైడింగ్ కారణంగా మిషన్ భగీరథ పైప్ లైన్ మార్చిన కారణంగా మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మిషన్‌భగీరథ గ్రిడ్ డివిజన్ ఈఈ పుట్ట వెంకట్‌రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ మార్చడంతో జడ్చర్ల తోపాటు అడ్డాకుల మండల పరిధిలోని 19గ్రామాలు, మూసాపేట మండంలోని 17గ్రామాలకు మొత్తం 36గ్రామాలకు నీటిసరఫరా నిలిచి పోనున్నట్లు ఈఈ తెలిపారు. ఈనెల 20వ తేదీ సోమవారం ఉదయం 8గంటల నుంచి 21వ తేదీ బుధవారం రాత్రి 8గంటల వరకు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున ఆయా మండలాల ప్రజలు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



మల్లప్పకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జనవరి 19: చింతకుంట మండలం ఫర్దీపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోట రాములు బాబాయి మాజీ ఉప సర్పంచ్ మల్లప్ప శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గ్రామానికి చేరుకుని మల్లప్ప పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

నారాయణపేట టౌన్, జనవరి 19: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28 వరకు నిర్వహించే సీపీఎం 4వ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్ సకల జనుల సంక్షేమానికి సీపీఎం రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సభలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్‌పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. మహాసభలకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బృందాకారత్, బీవీ రాఘవులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రాం, అంజిలయ్య గౌడ్ జిల్లా నాయకులు కాశప్ప, నరహరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR**
**Arbitration case No. 294 OF 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
K.Krishna S/o.K.Rajeshwar Rao and others ...OPPONENTS

**NOTICE**

1. K.Krishna, S/o.K.Rajeshwar Rao, Aged: 59 years, Occ: Head Constable / RPF/South Central Railway, O/o South Central Railway Secundrabad R/o.H.No. 6-6/4, Srinivasa colony Mahabubnagar town, Ph No.9701902576.
2. P.Srinivasulu, S/o P.Balaiah, Aged: 58 years, Occ: Head Constable Secundrabad Post O/o South Central Railway, Secundrabad R/o. H.No.1-7- 52/B, Near Old Bus Station, Mahabubnagar Town, P.H. 8499850343

...Opponents No. all

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **25-01-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.

**"BY THE ORDER OF THE ARBITRATOR"**
**Mahabubnagar**
**ABDULKHADER Advocate**
**H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli Mahabubnagar . Cell No.9849894232**

**BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR**
**Arbitration case No. 290 OF 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
S.Ashok Kumar, S/o S.Narsimulu and Others ...OPPONENTS

**NOTICE**

1. S.Ashok Kumar, S/o. S.Narsimulu, Aged: 32 years, Occ: Business,R/o. H.No.1-4, Yedira of Mahabubnagar Town & Dist.
2. S.Malledh, S/o S.Balaiah, Aged: 40 years, Occ: Secondary Grade Teacher, O/o Mandal Parishath Primary School at Nandigama (V), Maddur(M), Narayana pet (D), R/o H.No. 2-32, Yedira of Mahabubnagar Town & Dist.
3. A.Raja Mallaiah S/o A.Rajanna, Aged: 35 years, Occ: Police Constable No. O/o Intelligence Department, at Mahabubnagar Town & Dist, R/o H.No. 5-1-6B Yedira Of Mahabubnagar Town & Dist.
4. T.Raghavendra, S/o T.Krishnaiah, Aged: 33 years, Occ: Business, R/o H.No.2-71, Yedira of Mahabubnagar Town & Dist.

...Opponents No. all

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **25-01-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.

**"BY THE ORDER OF THE ARBITRATOR"**
**Mahabubnagar**
**ABDULKHADER Advocate**
**H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli Mahabubnagar . Cell No.9849894232**

**BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR**
**Arbitration case No. 293 OF 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
V.Bhasker S/o. V.Lakya Naik and others ...OPPONENTS

**NOTICE**

1. V.Bhasker, S/o. V.Lakya Naik, Aged: 46 years, Occ: Business, R/o.H.No.3- 17/2, Thummala Kunta Thanta (V), Vallur (P), Jedcherla (M), Mahabubnagar(D).
2. Sabavath Kishan, S/o S.Bhadriya, Aged: 48 years, Occ: Head Master O/o Primary School at Chinna Golkonda, Shamshabad(M), Ranga Reddy (D), R/o. Kothapally(V), Nawabpet (M), Mahabubnagar(D).
3. Kethavath Ramdas, S/o K.Ghashya, Aged: years, Occ: Language Pandith Gr- 2, O/o Z.P.H.S Chakalpally (V), Nawabpet(M), Mahabubnagar (D), R/o. Kothapally(V), Nawabpet(M), Mahabubnagar(D).
4. U.Shankar, S/o U.Balya, Aged: years, Occ: Typist, O/o Dist Court at Mahabubnagar Town & Dist, R/o. Pedda Thanda, Kothur (V), Bhoothpoor(M), Mahabubnagar(D).

...Opponents No. all

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **25-01-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.

**"BY THE ORDER OF THE ARBITRATOR"**
**Mahabubnagar**
**ABDULKHADER Advocate**
**H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli Mahabubnagar . Cell No.9849894232**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్




**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



అడ్డాకులలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు



లింగంపల్లిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మూసాపేట(అడ్డాకుల), జనవరి 19: అడ్డాకుల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002–03 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశానికి నాటి విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకావడంతోపాటు విద్యా బుద్ధులు నేర్పిన నాటి అధ్యాపకులను కూడా ఆహ్వానించారు. అందరి పరిచయ కార్యక్రమం ముగిసిన తర్వాత నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అదేవిధంగా వారికి చదువు చెప్పిన పూర్వ అధ్యాపకులైన చిన్న శ్రీనివాసులు, సత్యన్న, నీలకంఠం, పెద్ద శ్రీనివాసులు, రాంగోపాల్, వసుందర, అరుణను శాలువా, పూలమాలతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాసులు, విజయ్‌భాస్కర్, మల్లేశ్, సాకకిశోర్, మహేందర్, జానకీరాములు, దేవుజి జగదీశ్, షేఖ్ హుస్సేన్, దేవేందర్‌సాగర్, జగదీశ్, సురేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

*లింగంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..*

నవాబ్‌పేట, జనవరి 19: మండలంలోని లింగంపల్లి ఉన్నత పాఠశాల 2005–06 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పూర్వ విద్యార్థులతోపాటు, పూర్వ ఉపాధ్యాయులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. సుమారుగా 19ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ప్రస్తుతం వారు చేపడుతున్న వృత్తులు, కుటుంబ విశేషాలను ఒకరి నొకరు పంచుకున్నారు. పాఠశాల అనంతరం పూర్వ ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సురేందర్, సురేశ్, మహేశ్వర్, లక్ష్మణ్, యాదగిరి, కాశన్న, రాజు, యాదయ్య, శ్రీను, నాగమణి, సుమతి, నందిని, చెన్నమ్మ, శిరీష, మల్లీశ్వరి, పూర్వ ఉపాధ్యాయులు జనార్దన్, జయరాజ్, సంతోష్‌కుమార్, వెంకట్‌రాములు, వెంకటేశ్వర్‌గౌడ్, స్నేహలత, యాదగిరి, అర్జునప్ప తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- కలెక్టర్ విజయేందిర బోయి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, జనవరి 19: అర్హులైన ప్రతిఒక్కరికీ రేషన్‌కార్డులు అందజేయనున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఆదివారం కలెక్టర్ మాట్లాడుతూ.. రేషన్‌కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, చివరి లబ్ధిదారుల వరకు అందజేస్తామన్నారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈనెల 21నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్‌కార్డుల లబ్ధిదారుల జాబితా కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రతిష్ఠాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈనెల 21నుంచి 24వరకు నిర్వహించే గ్రామసభల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల మాదిరిగానే 21నుంచి జరిగే గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, జనవరి 19: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 5, 6నుంచి 9వ తరగతుల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు ఆసక్తిగల విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసిన వారికి ఫిబ్రవరి 23వ తేదీన ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు https://tgcet.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు కులం, ఆదాయం, ఆధార్, పుట్టిన తేదీ ధ్రువపత్రాలు, సంతకంతో కూడిన ఫొటో అవసరమని తెలిపారు. స్థానిక, పరిసర మండలాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్రస్థాయి పోటీలకు ఆహ్వానం

నారాయణపేట టౌన్, జనవరి 19: ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కోసం హైదరాబాద్‌లోని జింఖాన గ్రౌండ్, సికింద్రాబాద్, సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఈనెల 23, 24 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకటేశ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నీస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, గ్రీకో రోమన్, బెస్ట్ ఫిసిక్, ఖోఖో, యోగా తదితర అంశాలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు ఈనెల 21వ తేదీలోగా జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో ఉద్యోగ గుర్తింపు, ఆధార్ కార్డుతో తమ పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఓటీఎస్ చేసుకోవాలి

ధన్వాడ, జనవరి 19: సింగిల్‌విండోలో రుణం తీసుకున్న రైతులు వన్ టైం సెటిల్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ధన్వాడ సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విండో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. విండో పరిధిలో 66మంది రైతులు రూ.కోటి 66 లక్షల వరకు బకాయిలు ఉన్నారని, వారు ఓటీఎస్‌ను వినియోగించుకోవాలని కోరారు.

## పోలీసు సేవలపై క్యూఆర్ కోడ్ స్కాన్‌లో తెలపాలి

- పాలమూరు ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ , జనవరి 19: పోలీస్ సేవలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ స్కాన్‌ను సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి సూచించారు. ఆదివారం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్లలో ప్రజలకు అందుతున్న పోలీసు సేవల గురించి తమ అభిప్రాయం తెలియజేసేందుకు క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను జిల్లాలోని అన్ని సీఐ, డీఎస్పీ, జిల్లా పోలీసు కార్యాలయంలో అతికించినట్లు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ప్రజలు వారికి అందుతున్న పోలీసు సేవల గురించి ఐదు అంశాలు (ఫిర్యాదులు, పిటిషన్, ఎఫ్ఐఆర్, ఈ చలాన్, ట్రాఫిక్ ఉల్లంఘనలు, పాస్‌పోర్టు ధ్రువీకరణ, ఇతర అంశాలపై తమ అభిప్రాయాన్ని స్వచ్ఛందంగా క్యూ ఆర్ కోడ్ (http://qr.me-qr.com/aZMT HDm) స్కాన్ చేసి తెలియజేయాలని కోరారు.

## యోగి వేమన జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ సామల పాపిరెడ్డి



యోగివేమన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పాలమూరు రెడ్డి సేవాసమితి సభ్యులు

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 19: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో వేమన జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలని ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ సామల పాపిరెడ్డి పేర్కొన్నారు. పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకవి యోగి వేమన జయంతిని జిల్లా కేంద్రంలోని రాజాబహదూర్ రెడ్డి కన్వెన్షన్‌లో వేమన విగ్రహాన్ని పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాపిరెడ్డి హాజరై మాట్లాడారు. రెడ్డి సామాజిక వర్గానికే కాకుండా అన్నివర్గాల, అన్ని కులాల అభిమాన కవి మార్గదర్శకుడు, సామాజికవేత్త యోగివేమన అని తెలిపారు. అదేవిధంగా వేమన రాసిన అన్ని పద్యాలను సమీకరించి ఒక కావ్యంగా తయారు చేయాలని కవులకు విజ్ఞప్తి చేశారు. సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి నామకరణం చేయాలని కోరారు. పాలమూరు రెడ్డి సేవా సమితి 23వ వార్షికోత్సవం మార్చి 9వ తేదీన నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, సలహాదారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్లు చెల్లించాలి

నారాయణపేట టౌన్, జనవరి 19: వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్లను చెల్లించాలని ఎస్సై గాయిత్రి సూచించారు. ఆదివారం పట్టణంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వాహనాల చలాన్లు పరిశీలించి పెండింగ్ చలాన్లను వాహనదారుల నుంచి వసూలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వాహనాలకు సంబంధించి అన్ని రకాల పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. తనిఖీలో మొత్తం 7 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. 15వాహనాలకు రూ.17,550 చలాన్‌లు విధించామన్నారు. పెండింగ్‌లో ఉన్న 47 చలాన్లకు రూ.14వేల వసూలు చేసినట్లు పేర్కొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేసే చర్యలు

మక్తల్, జనవరి 19 : మైనర్లు డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా ఆదివారం మక్తల్‌లో జాతీయ రహదారిపై మైనర్లు డ్రైవింగ్ చేయరాదని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి తరలించరాదని సూచించారు.



చలాన్లను పరిశీలిస్తున్న ఎస్సై గాయిత్రి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి

## యువత ఆదర్శంగా ఉండాలి

మరికల్, జనవరి 19: యువత అందరికీ ఆదర్శంగా ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మరికల్ ఎస్సై రాము అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యువక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువతతో ఏదైనా సాధ్యమని, పలువురుకి ఆదర్శంగా యువత ఉంటే అభివృద్ధి జరుగుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. అనంతరం వారం రోజులుగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం యువకుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, అఖిలపక్ష నాయకులు సూర్యమోహన్, వేణుగోపాల్, హన్మిరెడ్డి, రవికుమార్, వీరన్న, హరిప్రసాద్, సూర్యప్రకాశ్, కృష్ణయ్య, రామన్‌గౌడ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మరికల్ ఎస్సై రాము

## హెచ్‌ఎంపై దాడి చేసిన వారిని శిక్షించాలి

నారాయణపేట రూరల్, జనవరి 19: గతనెల 23న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాములుపై కొందరు వ్యక్తులు బడిలోకి చొరబడి విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, గౌరవాధ్యక్షుడు తిరుపతిలు సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నేడు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు.

## రేపటి నుంచి గ్రామసభలు

ఊట్కూర్, జనవరి 19 : ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో భాగంగా ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు మండలంలోని అన్ని పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ధనుంజయగౌడ్ ప్రకటనలో తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం



బాలప్ప యాదవ్

నారాయణపేట టౌన్, జనవరి 19: పట్టణంలో ఈనెల 11 నుంచి 16 వరకు జరిగిన మహంకాళి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బాలప్పయాదవ్ బహుమతిగా రూ.22,222లు అందజేయడం అభినందనీయమని కూరగాయల వ్యాపారి తాయప్ప యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. క్రికెట్ పోటీల్లో నగదు బహుమతి అందజేసి క్రీడాకారులను ప్రోత్సహించడం హర్షనీయమన్నారు. ఇటీవల అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బాలప్పయాదవ్ మున్ముందు రాష్ట్రస్థాయి పదవులు పొందాలని ఆకాంక్షించారు. జిల్లాలో యాదవుల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులిస్తాం



అమిస్తాపూర్‌లో నాలా కన్వర్షన్‌ను పరిశీలిస్తున్న తాసీల్దార్ రెహమాన్

భూత్పూర్, జనవరి 19: కొత్త రేషన్ కార్డులను అర్హులందరికీ ఇస్తామని తాసీల్దార్ రెహమాన్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. అలాగే వ్యవసాయ పొలాలను పరిశీలించారు. వ్యవసాయ పొలాల నాల కన్వర్షన్ వివరాలను తెలుసుకున్నారు. రేషన్‌కార్డుల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులకు సంబంధించి వివరాలను అధికారులతో చర్చించారు. రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోనివారు గ్రామసభలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరాచారి, ఎంపీవో శ్రీదేవి, ఏవో మురళీధర్, ఏఈ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 108లో మహిళ ప్రసవం

నవాబ్‌పేట, జనవరి 19: మండలంలోని మరికల్‌కు చెందిన భారతి గర్భిణి 108లో ఆదివారం మగ బిడ్డకు జన్మనిచ్చింది. మరికల్‌కు చెందిన భారతికి పురిటి నొప్పులు రావడంతో నవాబ్‌పేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి సిబ్బంది.. జిల్లా దవాఖానకు తీసుకెళ్లాలని సలహా ఇచ్చారు. ఈ క్రమంలోనే భారతి కుటుంబ సభ్యులు 108లో జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా పురిటి నొప్పులు అధికం కావడంతో సిబ్బంది మార్గమధ్యంలోనే ఆమెకు కాన్పు చేశారు. గర్భిణికి పూర్తిగా నెలలు నిండకముందే.. ఆమె ఆరోగ్య పరిస్థితుల కారణంగా కాన్పు చేయాల్సి వచ్చిందని, తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నారని ఈఎంటీ యాదయ్య, పైలెట్ బషీర్ తెలిపారు. ఇలాంటి కేసులు చాలా అరుదుగా జరుగుతుంటాయని వారు వివరించారు.

## అర్హులందరికీ రైతుభరోసా ఇవ్వాలి

మరికల్, జనవరి 19: ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వారు మరికల్‌లో మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని, ప్రభుత్వం సాకులతో కాలం గడుపుతుంది కాని పథకాలను అమలు చేయడంలేదని విమర్శించారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, మహిళలకు రూ.2500, భూమిలేని వారికి రూ.12వేలు వెంటనే ఇవ్వాలన్నారు.

## అసంపూర్తిగా జీపీ భవనం


ధన్వాడ, జనవరి 19: మండలంలోని పాతపల్లి జీపీ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచింది. నూతన భవన నిర్మాణానికి గత బీఆర్‌ఎస్ హయాంలో రూ.25లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. సర్పంచ్‌గా పనిచేసిన వారు సీసీరోడ్లు, మురుగు కాల్వలు నిర్మించారు కానీ.. జీపీ భవనం గురించి ఆలోచించలేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న పాతపల్లి జీపీ భవన నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పాతపల్లిలో పూర్తికాని జీపీ భవనం

# కోటకొండ బీటీరోడ్డు పనులు పూర్తి చేయాలి

నారాయణపేట రూరల్, జనవరి 19: కోయిల్‌కొండ నుంచి అప్పక్‌పల్లి వరకు మంజూరైన బీటీరోడ్డు పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని.. వెంటనే పనులు పూర్తి చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వేపూరి రాములు, నాయకులు చందులాల్, వెంకటేశ్, వెంకట్‌నాయక్ డిమాండ్ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోయిల్‌కొండ నుంచి వింజమూర్ గండి వరకు రోడ్డు పనులు పూర్తికాగా.. వింజమూరు గండి నుంచి నర్సప్పపల్లె వరకు రోడ్డు పనులు చేపట్టలేదన్నారు. అలాగే కోటకొండ నుంచి బొమ్మన్‌పాడ్ గేట్ వరకు బీటీరోడ్డు వేశారు. అక్కడి నుంచి అప్పక్‌పల్లి వరకు కంకర వేసి వదిలేశారని పేర్కొన్నారు. దీంతో కోటకొండకు రాకపోకలు సాగించేందుకు వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతూ నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. అలాగే కోటకొండ పెద్ద చెరువు సబ్‌స్టేషన్ అలుగు నుంచి కమాన్ అలుగు వరకు బీటీరోడ్డు పక్కలో ప్రమాదాలు జరగకుండా ఇనుప రెయిలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు స్పందించి వెంటనే బీటీరోడ్డు పనులు పూర్తి చేసి వాహనదారుల ఇబ్బందులు తీర్చాలని కోరారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాములు